నేటి నుంచి జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ నేషనల్ లెవల్ మెన్స్ ఓపెన్ టోర్నమెంట్ శనివారం నుంచి డిసెంబర్ 7 వరకు వరంగల్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు వరంగల్ డిస్ట్రిక్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జీ సత్యనారాయణరెడ్డి, ఎన్ మనోహర్‌రెడ్డి, వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ రమేశ్‌కుమార్ తెలిపారు. ఉదయం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, సీపీ అంబర్‌కిశోర్‌ఝా పాల్గొంటారని పేర్కొన్నారు. ఎం శ్రీనివాస్‌గౌడ్ జ్ఞాపకార్థం పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

కేయూలో ముగిసిన హాస్టల్ ప్రవేశాలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : కాకతీయ విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాలు ముగిసినట్లు వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్‌పీ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న పీజీ, యూజీ విద్యార్థులు గమనించాలని పేర్కొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 23 మంది డిబార్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో శుక్రవారం 23 మందిని డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి, డాక్టర్ ఎం తిరుమలదేవి, డాక్టర్ పీ వెంకటయ్య తెలిపారు. ఆదిలాబాద్ పరీక్షా కేంద్రంలో 23 మంది విద్యార్థులను మాల్ ప్రాక్టీసు కింద బుక్ చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

నేడు నగరానికి హైకోర్టు న్యాయమూర్తి రాక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి నగేశ్ భీమపాక శనివారం హనుమకొండ జిల్లాకు రానున్నారు. హరిత హోటల్‌లో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర రెండో మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, మహాసభల రిసెప్షన్ కమిటీ చైర్మన్ దుస్సా జనార్దన్ తెలిపారు. ఆదివారం జరిగే ముగింపుసభలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి సీ ప్రవీణ్‌కుమార్, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నరసింహారెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొననున్నట్లు తెలిపారు.

రేపు వెలమ కార్తీక వనభోజనాలు

న్యూకాశాయంపేట, నవంబర్ 29 : హంటర్‌రోడ్డులోని వెలమ సంక్షేమ సంఘం ప్రాంగణంలో ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పేరాల మధుసూదన్‌రావు, ప్రవీణ్‌కుమార్ కాకులమర్రి తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఉసిరి చెట్టు పూజ, లక్ష్మి పూజ, గోపూజ, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని వెలమ బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, OSMAN(old name) s/o SHAIK MASTAN H.NO:-1-7-377, REVENUE COLONY HANAMKONDA, TELANGANA, have changed my name as SHAIK USMAN MIYA (New Name) and henceforth I will be called as SHAIK USMAN MIYA for all the future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

శాయంపేట : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వరంగల్ : బల్దియా ఆవరణలోని దీక్షా దివస్ పైలాన్ వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ గుండెల నిండా తెలంగాణ

- ఆయన దీక్షతోనే రాష్ట్రం ఏర్పాటు
- కేయూలోని దీక్షా దివస్‌లో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు
- జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : కేసీఆర్ గుండెల నిండా తెలంగాణ.. ఆయన గుండెచప్పుడు తెలంగాణ అని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్‌ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతారావు నాటి కేసీఆర్ దీక్ష.. ఆయనతో నడిచిన అప్పటి అనుభవాలను గుర్తుచేశారు. కేసీఆర్ దీక్ష తెలంగాణ చరిత్రలో ఒక మలుపు అన్నారు. రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మొదట కేయూ విద్యార్థి జేఏసీని 2009 నవంబర్ 17న అధికారకంగా 12 విద్యార్థి సంఘాలతో ఏర్పాటు చేసుకుని కేసీఆర్ దీక్షకు మద్దతుగా నిలిచినట్లు తెలిపారు. అప్పుడు కేయూలో సుమారు 20వేల మందితో జరిగిన సభ నిప్పురవ్వ రగిలించిందన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు కేయూ మీదుగా తీసుకెళ్తున్నారని తెలుసుకొని పోలీస్ కాన్వాయ్‌కి అడ్డంగా తిరిగి నిరసన వ్యక్తం చేసిన చరిత్ర కేయూ విద్యార్థులదేనన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్వేష రాజకీయాలతో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవడానికి మరోసారి ఉద్యమ శంఖాన్ని పూరించడానికి దీక్ష దివస్ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు చేసిన పోరాటం గొప్పదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొల్లికొండ వీరేందర్, ఉపాధ్యక్షులు మాచర్ల శరత్‌చంద్ర, కంజర్ల మనోజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్యకిరణ్, రూరల్, అర్బన్ జిల్లా కోఆర్డినేటర్ లంక రాజ్‌గోపాల్, గంధ్ర కోట రాకేశ్‌యాదవ్, నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, మస్క్ రాము, పస్తం అనిల్, స్నేహితు, ప్రకాశ్, విక్రం, మహేశ్, పవన్, రాజేశ్, రాకేశ్ ముదుసారి, రోహిత్ పాల్గొన్నారు.

ధర్మసాగర్, వేలేరులో..

ధర్మసాగర్/ వేలేరు : ధర్మసాగర్‌లో దిక్ష దివస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన దీక్ష దివస్ జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం హనుమకొండలోని ఏకశిల పార్కులో జరిగిన కార్యక్రమానికి ధర్మసాగర్, వేలేరు మండలాల బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని రాజయ్య ప్రారంభించారు. కర్ర సోమిరెడ్డి, లక్క శ్రీనివాస్, లాల్, బాలరాజు, సుదర్శన్, దేవేందర్, మధు, కమలేశ్, మాజీ జడ్పీటీసీ చాడ సరిత, భూపతిరాజు, మాధవరెడ్డి, సురేశ్, రాజు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : దీక్షదివస్‌ను పురస్కరించుకొని మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ ముని గడప శేషగిరి, నాయకులు తంగెడ మహేందర్, ఎల్తూరి స్వామి, తంగెడ నగేశ్, గొల్లె మహేందర్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, తూముల రాజు కుమార్, మేరి, చిలుముల భాగ్య పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : శాయంపేటలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పొడి శెట్టి గణేశ్, బీఆర్ఎస్ నాయకులు బలిజ నరసింహ రాములు, ఎండీ రాజ్ మహ్మద్, కోల మచ్చం, మారపల్లి సదానందం, నమిత బాజీ అశోక్, గజ్జి రమేశ్, పొడిశెట్టి శివ, గుండారపు మహేందర్, కుతాటి రమేశ్, మేరుగుత్తి కర్ణాకర్, యూత్ నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, అరికిల్ల వెంకట్, బాసాని సాంబమూర్తి, పురాణం రమేశ్, ఎండీ రియాజ్ పాల్గొన్నారు. అలాగే, భూపాలపల్లిలో జరిగిన దీక్ష దీవస్ కార్యక్రమానికి మండల నాయకులు తరలివెళ్లారు. శాయంపేట మాజీ సర్పంచ్ దైనంపెల్లి సుమన్, మైలారం మాజీ ఎంపీటీసీ విజయ విజయ్‌కుమార్, శాయంపేట యూత్ అధ్యక్షుడు మోహన్, మాజీ అధ్యక్షుడు గంట శ్యాం సుందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాజి రాజేందర్, నాయకులు కరణ్ బాబు, సావాసి రమేశ్, మస్కే భాస్కర్, గడిపే చంద్రమౌళి పాల్గొన్నారు.

బల్దియాలో..

వరంగల్ : గ్రేటర్ కార్యాలయం ఆవరణలోని దీక్షా దివస్ పైలాన్ వద్ద ఉద్యమకారులు జై కేసీఆర్, జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఎండీ మసూద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దీక్షా దివస్ పైలాన్ వరంగల్‌లో ఉండడం ఓరుగల్లు ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు ఎండీ షఫీ, మాలకుమ్మరి పరశురాములు, కొడకండ్ల సదాంత్, ఎండీ జావిద్, మాల్వ రాజు, వాసు, మార్త కిరణ్ పాల్గొన్నారు.

వేలేరు : దీక్ష దివస్‌కు తరలివెళ్తున్న వేలేరు బీఆర్ఎస్ నాయకులు

శాయంపేట : దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

గుప్తనిధుల తవ్వకాలు.. ఐదుగురి అరెస్టు

దామెర, నవంబర్ 29 : మండలంలోని పులుకూర్తి శివారులోని శ్రీచంద్రగిరి చెన్నకేశవస్వామి గుట్ట మీద గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం దామెర పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వివరాలను వెల్లడించారు. గుట్టపై ఉన్న శ్రీఆంజనేయస్వామి విగ్రహం వద్ద గుప్తనిధుల కోసం హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్యా శ్రీను, వరంగల్ మండలం ఏనుమాముల గ్రామానికి చెందిన గొలుసుల నరేశ్, వరంగల్ లక్ష్మీపూర్‌కు చెందిన భరత్‌కుమార్, వరంగల్ రంగశాయిపేటకు చెందిన లింగంపల్లి నాగరాజు, పాకాల ఆశోక్ నగర్‌కు చెందిన బొంత రమేశ్ తవ్వకాలు జరిపారు. దామెర ఆర్ఐ భాస్కర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్సై కొంక అశోక్ సమగ్ర దర్యాప్తు చేసి, పై ఐదుగురిని గుర్తించి అరెస్టు చేశారు. అలాగే, ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని గుర్తించగా వారు పరారీలో ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసిన ఎస్సై కొంక అశోక్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వడ్డేపల్లి చెరువు వద్ద మాక్ డ్రిల్

హనుమకొండ, నవంబర్ 29 : హనుమకొండలోని వడ్డేపల్లి చెరువు వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ బృందం శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏవైనా విపత్తులు సంభవించినప్పుడు సామాన్య ప్రజలను ఎలా కాపాడాలనే విషయంపై అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, మునిసిపల్ డీఆర్ఎఫ్ బృందాలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అప్పయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, అగ్నిమాపక శాఖ అధికారి జయపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దామెర, నవంబర్ 29 : డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కొంక అశోక్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదైన సివిల్ వివాదాలు, మోటారు, భూ, చెక్కు బౌన్స్, వివాహ విడాకులు తదితర కేసుల విషయంలో ఇరువర్గాలు సమస్యను పరిష్కరించుకోవచ్చని సూచించారు.

పోలీసుల ఓవరాక్షన్
ప్రైవేట్ భూమిలోని కంటైనర్ ధ్వంసం

నయీంనగర్, నవంబర్ 29 : పోలీసులు భూమి మీదకు రావొద్దని కోర్టు నుంచి ఆర్డర్ ఉన్నా హనుమకొండ పోలీసులు ఓవరాక్షన్ చేసినట్లు బాధితుడు చీకటి శ్రీనివాస్ తెలిపారు. హనుమకొండ లష్కర్‌సింగారం సమీపంలో పలివేల్పులకు చెందిన చీకటి శ్రీనివాస్‌కు వారసత్వంగా వచ్చిన భూమి ఉంది. అయితే, అందులో గతంలో వేసిన కంటైనర్‌ను అక్కడి నుంచి తీసేయ్యాలని పోలీసులు ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో లోపల అమర్చిన కంటైనర్‌ను పోలీసులు రోడ్డు మీదకు తీసుకువచ్చి ధ్వంసం చేశారని, ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని బాధితుడు చీకటి శ్రీనివాస్ వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఇదంతా నడుస్తోందని, తమ దగ్గరి ఆధారాలు పట్టించుకోకుండా కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఈ విషయంపై సీఐ సతీశ్‌ను వివరణ కోరగా పుల్లా పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీకటి శ్రీనివాస్‌కు చెందిన కంటైనర్‌ను తీసేయ్యమని చెప్పామని, అయినా కూడా వినలేదని తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదుదారులు 100కు ఫోన్ వస్తే బీట్ కానిస్టేబుళ్లు వెళ్లారని, రోడ్డుకు అడ్డంగా ఉందని కంటైనర్‌ను ట్రాఫిక్ పోలీసులు తీసేశారని తెలిపారు.

కంటైనర్‌ను రోడ్డుపైకి తీసుకువచ్చిన పోలీసులు,(ఇన్‌సెట్‌లో) ధ్వంసమైన కంటైనర్

విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమకొండలోని సైన్స్ సెంటర్‌ను ఆధునీకరించడానికి రూ.10కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు. విశిష్ఠ అతిథులుగా శాసన మండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి, ఎంఈవో విజయ్‌కుమార్, డీపీఆర్వో సత్యనారాయణ, తేజస్వి స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు. కాగా, ఈ ప్రదర్శనలో 120 ఇన్‌స్పైర్ ఎగ్జిబిట్లు, 329 సెన్స్ ఎగ్జిబిట్లు కలిపి మొత్తం 449 అంశాలు ప్రదర్శించారు.

మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం

కాజీపేట : కాజీపేటలోని మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మెప్మా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నక్షత్ర ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. హనుమకొండ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కాజీపేట తహసీల్దార్ బావ్‌సింగ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, మాజీ కార్పొరేటర్లు అబూబక్కర్, రమా యాదవ్ పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజీపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. త్వరలోనే బస్టాండ్ నిర్మిస్తామన్నారు.

శ్మశానవాటిక ప్రారంభం

హనుమకొండ : హనుమకొండ వడ్డేపల్లిలో నిర్మించిన శ్మశాన వాటికను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. వడ్డేపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం వడ్డేపల్లి చెరువు మత్తడిని పరిశీలించారు. మాజీ కార్పొరేటర్ ఎలకంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్, తాళ్లపల్లి సుధాకర్, తాళ్లపల్లి రవీందర్, మేరీ, మండల సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కలెక్టర్, డీఈవో

రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలకు ఎల్బీ విద్యార్థి


దినకర్‌రావు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ షూటింగ్ రేంజ్‌లో శనివారం జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలకు ఎల్బీ కాలేజీ విద్యార్థి జేవీఆర్‌హెచ్ దినకర్‌రావు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. ఈ మేరకు దినకర్‌రావును ప్రిన్సిపాల్‌తో పాటు కాలేజీ చైర్మన్ భాగ్యనారాయణ, సెక్రటరీ కం కరస్పాండెంట్ ఎన్ వినయ్‌కుమార్, పీడీ ప్రభాకర్, గేమ్స్ కమిటీ సభ్యులు వి.మధుకర్‌రావు, రఘువేందర్‌రెడ్డి, కొత్తపల్లి సుధాకర్, సుచిత్ర తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు జట్ల ఎంపిక

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే అండర్-14, 17 రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాలల బాల బాలికల టెన్నిస్ జట్లను ఎంపిక చేసినట్లు హనుమకొండ స్కూల్ గేమ్ సెక్రటరీ దస్రూనాయక్ తెలిపారు. అండర్ -17 బాలుర విభాగంలో బీఅభినవ్, ఎం అక్షయ్, ఎం శ్రీహన్, టీ అనీష్‌రాజ్, ఎం మల్లికార్జున్, బాలికల విభాగంలో భవానీ ఎస్ పాటిల్, జే ఆర్యతి చంద్రవేద, వీ శ్రీ వాణి, ఎన్ ప్రసన్న, పీ తూజ రాణి ఎంపికైనట్లు పేర్కొన్నారు. అలాగే, అండర్-14 బాలుర విభాగంలో డీ దైవిక్, బీ కృష్ణ విహారి, డీ నిత్యసారూన్ ఎంపికయ్యారని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే నాగరాజు

మడికొండ, నవంబర్ 29: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ 64వ డివిజన్ మడికొండలో వేణుగోపాల స్వామి గుడి నుంచి పోచమ్మగుడి వరకు సుమారు రూ.37.5లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, మెట్టుగుట్ట శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్, సారంపల్లి శ్రీనివాసరెడ్డి, కుర్ల మోహన్, నీలం రజిని, బైరి కొమురయ్య, బైరి లింగమూర్తి పాల్గొన్నారు.

'న్యాస్' పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి : డీఈవో

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 29 : వచ్చే నెల 4న దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సాధన సర్వే పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో వాసంతి ఫీల్డ్ ఆదేశించారు. హనుమకొండ జిల్లాస్థాయి ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఒక రోజు శిక్షణను లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నాలుగేళ్లకోసారి నిర్వహించే ఈ పరీక్షను ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హై, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ శ్రీనివాస్, డీసీఈబీ సెక్రటరీ డాక్టర్ బీ రంధన్, సీబీఎస్ఈ తరపున డిస్ట్రిక్ లెవెల్ కోఆర్డినేటర్ నవీన్ కుమార్, రిసోర్స్ పర్సన్ ఏ మధుసూదన్‌రెడ్డి, కే సంపత్‌కుమార్, డైట్ లెక్చరర్ ఎం సోమయ్య, డీఎల్ఎంటీ రఘు, హెచ్ఎం ఉమ పాల్గొన్నారు.

'పది' పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

మార్చి-2025లో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు రెగ్యులర్, సప్లిమెంటరీ విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా డిసెంబర్ 5లోగా ఫీజు చెల్లించాలని డీఈవో వాసంతి తెలిపారు. హెచ్ఎంలు డౌన్‌లోడ్ చేసుకొన్న ప్రింటెడ్ ఆన్‌లైన్ నామినల్‌రోల్స్ 9 నుంచి 11లోగా కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

'సర్వోదయ' సేవలు అభినందనీయం

ఆత్మకూరు, నవంబర్ 29 : ఆడపిల్లల రక్షణకు సర్వోదయ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమదేశ్ పాండే కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు లింగాధారిత హింసా నివారణ, సహకరించే వ్యవస్థల అనుసంధానంపై శిక్షణ నిర్వహించారు. జిల్లా ప్రోగాం మేనేజర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, మీడియా అధికారి అశోక్‌రెడ్డి, వైద్యాధికారులు స్పందన, మంజుల, సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, ఇందిర, రవీందర్, శ్రీలత, చేరాలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష
రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

పూజ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, నవంబర్ 29 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపారని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శుక్రవారం ఉదయం కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో పూజలు చేసి రూ.10లక్షలతో గుట్టపైకి మెట్లమార్గం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో వరదలు వచ్చి రూ.10వేల కోట్లు నష్టం వస్తే ముష్టి రూ.400కోట్లు కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. ప్రధానితో సమావేశమైన తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదుపడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే రేషన్‌కార్డులు వస్తాయని, రాష్ట్రంలో ఎక్కడైనా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అయితే అధికారులే బాధ్యత వహించాలన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేశ్, డీఎంహెచ్‌వో అప్పయ్య, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, ఈవో కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై అప్రమత్తంగా ఉండాలి
సీపీ అంబర్‌కిశోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, నవంబర్ 29 : శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పోల